



అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 18 ఏప్రిల్ 2025 పేజీలు : 04

# జిల్లా మినరల్ ఫండ్ కింద తాగునీరు, వైద్యం, విద్య పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

- నియోజకవర్గానికి 2 నుండి 3 కోట్ల రూపాయల పనులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలి -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్
- నియోజకవర్గానికి రూ.3 కోట్ల రూపాయల పనులను మంజూరు చేయాలి : ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు
- ప్రజాప్రతినిధుల ద్వారా పనుల ప్రతిపాదనలు తీసుకోవాలి : హిందూపురం ఎంపి పార్థసారథి




కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, ఎంపి, ఎమ్మెల్యేలు , పాల్గొన్న అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

జిల్లా మినరల్ ఫండ్ కింద తాగునీరు, వైద్యం, విద్య పనులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం ప్రధానమంత్రి ఖనిజ్ క్షేత్ర కళ్యాణ యోజన కింద నిర్వహించిన జిల్లా మినరల్ ఫండ్ గవర్నింగ్ కౌన్సిల్ మీటింగ్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, ప్రభుత్వ విప్. రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, హిందూపురం ఎంపి పార్థసారథి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్, తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి.అశ్మిత్‌రెడ్డి, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా మినరల్ ఫండ్ కింద 30 శాతం రాయల్టీ పన్నుకు సంబంధించి 2016 ఏప్రిల్ 1వతేదీ నుండి మార్చి 2025 వరకు 115.34 కోట్ల రూపాయలు రావడం జరిగిందని, అందులో ఇప్పటివరకు 61.62 కోట్ల రూపాయలను 1,473 పనులకుగాను మంజూరు చేయడం జరిగిందన్నారు. మంజూరైన 61.62 కోట్లలో 632 పనులను 25.40 కోట్ల రూపాయలతో పూర్తి చేయడం జరగగా, కోవిడ్ 19కు సంబంధించిన పనులకు 8.02 కోట్లు, ప్రభుత్వం ద్వారా ఏపీఆర్‌డబ్ల్యుఎస్‌కు సంబంధించి 5.69 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, మొత్తం మంజూరైన నిధుల్లో ఇప్పటివరకు 39.11 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మిగిలిన 76.23 కోట్ల రూపాయల నిధుల్లో ఇప్పటికే మంజూరైన 403 పనులకు సంబంధించి 23.57 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని, ఈ ఏడాది మార్చి 31 నాటికి 52.66 కోట్ల రూపాయలు నిధులు నూతన పనులకు అందుబాటులో వున్నాయన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలోని నియోజకవర్గానికి 2 నుండి 3 కోట్ల రూపాయల పనులు మంజూరు చేసేందుకు కమిటీ ప్రతిపాదన జరిగిందన్నారు. జిల్లా మినరల్ ఫండ్ కింద తాగునీటికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, అనంతరం వైద్య ఆరోగ్యం, విద్య పరిధిలో చేపట్టే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జిల్లాలో నియోజకవర్గాల వారీగా క్వారీ లీజులకు సంబంధించి మొత్తం 260 లీజులు వుండగా, అందులో 168 లీజులు పనిచేస్తుండగా, మిగిలిన 92 పనిచేయని లీజులను సంబంధిత క్వారీ యజమానులతో సమావేశాలు నిర్వహించి లీజులు పనిచేసేలా చూసి ప్రభుత్వానికి పన్ను ఆదాయం సమకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే మంజూరైన 403 పనులకు సంబంధించి సంబంధిత ఏజెన్సీలతో మాట్లాడి పనులు చేపట్టడంపై సమీక్ష నిర్వహించాలని పీఆర్ ఎస్ఇని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

**నియోజకవర్గానికి రూ.3 కోట్ల రూపాయల పనులను మంజూరు చేయాలి : ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లా మినరల్ ఫండ్ కింద తాగునీటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వంలో ఉన్నత పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటు చేశారని, కానీ అవి పనిచేయడం లేదని, వాటి మరమ్మతులను చేసేలా చూడాలని, కొత్త ఆర్ఓ ప్లాంట్లను ఏర్పాటు చేయాలన్నారు. నియోజకవర్గానికి 3 కోట్ల రూపాయల పనులను మంజూరు చేయాలని కోరారు.

**ప్రజాప్రతినిధుల ద్వారా పనుల ప్రతిపాదనలు తీసుకోవాలి : హిందూపురం ఎంపి పార్థసారథి**

హిందూపురం ఎంపి పార్థసారథి మాట్లాడుతూ జిల్లా మినరల్ ఫండ్ కింద ఆయా శాఖల ద్వారా కాకుండా స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా పనుల ప్రతిపాదనలు తీసుకోవాలన్నారు. అందుబాటులో వున్న నిధుల మేరకు 50 కోట్ల రూపాయల నిధులకు మంజూరు ఇవ్వాలన్నారు. కేంద్రానికి, రాష్ట్రాలకు, జిల్లాలకు, నియోజకవర్గానికి ఎంత శాతం నిధులు కేటాయిస్తున్నారో తెలపాలన్నారు.

**అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా మినరల్ ఫండ్ అందుబాటులో ఉన్న నిధులు, పనులకు సంబంధించి అధికారులు సమాచారం అందించాలన్నారు. మినరల్ ఫండ్ కింద ఏఏ పనులు చేపట్టవచ్చు అనేది తెలపాలన్నారు. అర్బన్ నియోజకవర్గంలో నాలుగు పంచాయతీలు వున్నాయని, వాటిలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలన్నారు.

**ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన పనులను చేపట్టాలి : తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి.అశ్మిత్‌రెడ్డి**

తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి.అశ్మిత్‌రెడ్డి మాట్లాడుతూ క్రషర్, మైనింగ్ జరుగుతున్న ప్రాంతాల్లో ప్రత్యక్షంగా ప్రభావితమైన గ్రామాలు, పరోక్షంగా ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. జిల్లా మినరల్ ఫండ్ కింద వసూలు అవుతున్న రాయల్టీ పన్నులో 50 శాతం నిధులు తాడిపత్రి, రాయదుర్గం నియోజకవర్గాలకు కేటాయించాలన్నారు.

**అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి : కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు**

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు కేటాయించాలన్నారు.

ఈ సమావేశంలో మైన్స్ డిడి వెంకటేశ్వర్లు, తాడిపత్రి ఏడి ఓబుల్‌రెడ్డి, మైన్స్ ఏజి ఆదినారాయణ, పిఆర్ ఎస్ఇ జహీర్‌అస్లాం, జెడ్‌పి సిఇఒ రామచంద్రారెడ్డి, డిపిఓ నాగరాజు నాయుడు, డిఎంహెచ్ఓ డాక్టర్ ఈబి.దేవి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఇ విశ్వనాథ్‌రెడ్డి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసయాదవ్, డిఇఓ ప్రసాద్‌బాబు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పట్టాల కోసం స్థల సేకరణను వేగవంతం చేయండి

- గతంలో ఇళ్ల పట్టాలు తీసుకుని.. నిర్మాణాలు చేపట్టని పట్టాలు ఎన్ని ఉన్నాయి - ప్రస్తుతం ఇంటి పట్టాలు ఇచ్చేందుకు లబ్ధిదారులను గుర్తించండి - హౌసింగ్, రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం - క్యాంపు కార్యాలయంలో హౌసింగ్ డీఈ, తహసీల్దార్‌తో సమావేశం

**అనంతపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం రూరల్ మండల పరిధిలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు స్థల సేకరణను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురం రూరల్ మండల తహసీల్దార్ మోహన్ కుమార్‌తో పాటు హౌసింగ్ డీఈతో ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. రూరల్ మండల పరిధిలో ఇళ్ల స్థలాలు లేని వారు ఎంత మంది ఉన్నారు. వారికి ఎంత మేర స్థలం అవసరం అన్నది ఆరా తీశారు. అయితే గతంలో పలు హౌసింగ్ లేఔట్లలో కొందరు ఎలాంటి అర్హత లేకున్నా.. స్థానికంగా లేకున్నా ఇళ్ల పట్టాలు తీసుకున్నారని, వారిలో కొందరు ఇంటి నిర్మాణాలు చేపట్టలేదని ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. అలాంటి వాటిని గుర్తించి ఇళ్ల పట్టాలు రద్దు చేస్తామన్నారు. దీంతో పాటు పలు గ్రామాల పరిధిలో మొత్తం 30ఎకరాల వరకు సేకరించినట్టు వివరించారు. గత ప్రభుత్వంలో స్థల సేకరణ చేసి.. వివాదాల్లో ఉన్న వాటిని కూడా క్లియర్ చేయాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. ఇంకా ఎంత మేర సేకరణకు అవకాశం ఉందన్నది చూడాలన్నారు. ఈ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. త్వరలోనే ప్రభుత్వం ఇళ్ల పట్టాలను మంజూరు చేస్తుందని. అందుకనుగుణంగా స్థలం ఉండాలన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఈ ప్రభుత్వం ఇళ్ల పట్టాతో పాటు ఇళ్లు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.



హౌసింగ్ డిఈ, తహశీల్దార్‌లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం ఎగరేద్దాం

## సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేద్దాం...తెలుగుదేశం పార్టీ శ్రేణులకు ప్రభుత్వ విప్ కాలవ పిలుపు




దివంగత నేత ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే కాలవ, తెలుగు తమ్ముళ్లు, విస్తృత స్థాయి సమావేశంకు హాజరైన మండలంలోని తెలుగు తమ్ముళ్లు

**డి.హీరేహాళ్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:**

యువరక్తం ఉరకలేసేలా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం ఎగరేద్దామని శ్రేణులకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. గురువారం డి.హీరేహాళ్ మండలం సోమలాపురం ఆంజినేయస్వామి దేవాలయం ఆవరణలో ప్రస్తుతం మండల కన్వీనర్, కాబోయే రాయదుర్గం మార్కెట్‌యార్డు ఛైర్మెన్ ఉండాలా హనుమ ంతరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కాలవ ప్రసంగించారు. ఎమ్మె ల్యే కాలవ తెదేపా శ్రేణులతో కలిసి ముందుగా వినాయకుడి, ఆంజినే యస్వామికి పూజలు జరిపించి తెదేపా వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కాలవ మాట్లా డుతూ వైకాపా దోపిడి దొంగల నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రక్షించి కూటమి ఆధ్వర్యంలో ప్రజారంజక పాలన ఏర్పడటానికి కష్టపడ్డ ప్రతి కార్యకర్త రుణం తీర్చుకొంటామన్నారు. రాయదుర్గం నియోజకవర్గం ప్రజానీకం తనను ఎంతో ఆదరిం చారని ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాలో సాటిలేని 42వేల పైచిలుకు మెజార్టీతో తనను గెలపించేం దుకు శ్రమించిన ప్రతి కార్యకర్త, నాయకుడి మేలు మరవలే నన్నారు. ప్రతి సామాన్య కార్యకర్త కూడా నేరుగా తన వ్యక్తిగ త గదిలోకి వచ్చి సమస్యలు చెప్పుకొనే స్వేచ్ఛ ఇచ్చానని, పార్టీ కార్యకర్తలు నాయకులే తన కుటుంబసభ్యులని ఎమ్మెల్యేకాలవ పేర్కొన్నారు. చిన్నచిన్న తగవులు వస్తూ, పోతూ ఉంటాయని, వాటిని పెద్దవిచేసుకుని విరోధం పెంచుకోకుండా మనమందరం కుటుంబ సభ్యులుగా కలిసిమెలిసి మెలగాలని సూచించారు. పార్టీ పిలుపు నందుకొన్న ప్రతి కార్యక్రమాన్ని మొట్టమొదట వందశాతం డి.హీరేహాళ్ మండల నేతలే జవాబు దారితో పూర్తి చేస్తారన్నారు. ఆఅభిమానంతోనే కీలకమైన రెండు పదవులు మీ మండలానికి ఇచ్చా మన్నారు. మారుతున్న పరిస్థితిల నేపత్యంలో పార్టీలో 40శాతంయువతకు అవకాశాకాలు ఇవ్వాలన్నది నారాలోకేష్ అభిమతమన్నారు. బూతు, గ్రామ, మండల పార్టీ, అనుబంధ కమిటీల్లో ఆవిధంగా యువతకు ప్రాధ్యాన్యత ఇచ్చేలా కమిటీలను రూపకల్పన చేయాలని సూచించారు. త్వరితగతిన కమిటీల ప్రక్రియ పూర్తి చేయాల న్నారు. ప్రతి కమిటి కాల పరిమితి రెండేళ నన్నారు. ఆ తరువాత పనితీరు ఆశాజనకంగా ఉంటేనే కమిటిలో కొనసాగి స్తామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కమిటిల్లో బలమైన సభ్యుల ఎన్నిక జరగాలన్నారు. పార్టీ నిర్ణయం మేరకు స్థానిక సంస్థల్లో పోటీచేసే గ్రామ సర్పంచు మొదలు ఎంపిటిసి, జడ్పిటిసి సభ్యులందరు విజయ భేరి మోగిం చాలన్నారు. అలాగే పదవులు ఆశించే ప్రతి ఒక్కరు తప్పక సాధికార సారధిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో చెర్లోపల్లి ఎంపిటిసి సభ్యులు మొండి మల్లికార్జున, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లి రాజు, మండల తెదేపా బూత్ కన్వీనర్ పాటిల్ మోహన్‌రెడ్డి, ఆయా గ్రామాల తెదేపా కార్యకర్తలు, నాయ కులు, పలువురు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధించాల్సిన విజయాలు, తెదేపా గెలుపుబావుట ఎగురవేసేం దుకు అవస రమైన వ్యూహార చనలపై కలిసికట్టుగా ముందుకు సాగదామని ప్రసంగిం చారు.

**75మంది అనాథ పిల్లల దత్తత. :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75వ జన్మదినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలో 75మంది అనాథ పిల్లలను దత్తత తీసుకోవాలని నిర్ణయించామన్నారు. సీఎం జన్మదినానికి మన నియోజకవర్గం తరుపున ఆయనకు జన్మదిన బహుమతి నిచ్చి ఆయన పి4 ఆశయానికి తమ వంతు సహకారం అందిస్తామని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి మండలంలో కనీసం 8 నుండి 10మంది అనాథ పిల్లలు మూడో తరగతి నుండి పదో తరగతి మధ్యనున్న వారిని గుర్తించాలని ఎమ్మెల్యే తెలుగు తమ్ముళ్లకు సూచించారు. వారి వివరాలు త్వరగా అందిసేత తదుపరి గొప్ప చదువులు చెప్పించడంతో పాటు భవిష్యత్‌ను వీలైనంత అందంగా తీర్చిదిద్ది వారికి ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు మనమందరం ప్రయత్నం చేద్దామని, ఈ సంకల్పం సాధిద్దామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- లక్ష కుట్టు మిషన్లు పంపిణీ చేస్తాం మంత్రి సవిత




సభలో మాట్లాడుతున్న మంత్రి సవిత , సభలో పాల్గొన్న మహిళలు

**పెనుకొండ ఏప్రిల్ 17 ప్రభాతవార్త**

మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యంమని రాష్ట్ర బీసీ సంక్షేమ,చేనేతజౌళి శాఖ మంత్రివర్యులు సవిత తెలిపారు. పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాల నందు మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. సభలో మంత్రి మాట్లాడుతు బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో టైలరింగ్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆర్థికంగా వెనుకబడిన బీసీల మహిళలందరికీ ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇచ్చి మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు అందజేస్తామన్నారు. పెనుకొండ మండల వ్యాప్తంగా 7కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటుచేసి, 90రోజులపాటు శిక్షణ ఇస్తున్నామని ,శిక్షణ అనంతరం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేస్తామనిఆమె తెలిపారు. ప్రజలకిచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచి అందిస్తున్నామన్నారు. దీపం పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నమని, ఉచిత ఇసుకను అందజేస్తున్నామని , పాఠశాలలలు తెరిచే సమయానికి తల్లికి ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి 15 వేలు రూపాయలు చొప్పున అందించేలా తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నామని, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు రూ. 20 వేలు అందిస్తామని తెలిపారు..గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ రాష్ట్రంలో పరిపాలనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గాడిన పెడుతూ ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛాంధ్ర లో భాగంగ చేనేత మరియు టైలర్ దగ్గర మిగిలిన క్లాత్ ముక్కలను ఉపయోగించి సంచుల తయారీ దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని, ప్రభుత్వం దీనికి సంబంధించిన వస్తు సామాగ్రిలను, యంత్రాలను కొనుగోలులో రాయితీ అందచేస్తుందని తెలిపారు. మహిళలు ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ పొందిన మహిళలకు గార్మెంట్లో అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు మీ కాళ్ళ మీద మీరు నిలబడాలని పిలుపునిచ్చారు, పట్టణంలో పైలెట్ ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపడు తున్నట్లు తెలిపారు, మున్సిపాలిటీ క్లీన్ అండ్ గ్రీన్ గా తయారు చేయాలన్నారు నియోజకవర్గంలో నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు, మున్సిపాలిటీ అమృత 2 పథకం కింద ఇంటింటికి త్రాగునీటి కుళాయిల ద్వారా స్వచ్ఛ మైన నీరు అం దించడానికి చర్యలు చేపడతామని తెలిపారు. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్ తెలుగుదేశం నాయకులు శ్రీరామ్ యాదవ్ తివేంద్ర సోమశేఖర్ సంబంధిత ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.

# అనంతపురం-బెంగళూరు రైలుకు భారత రైల్వే శాఖ ఆమోదం

- ఫలించిన ఎం.పీ.అంబికా లక్ష్మీనారాయణ నిరంతర కృషి - నెరవేరిన అనంతపురం ప్రజల చిరకాల కోరిక
- అనంతపురం రైల్వే స్టేషన్ నుండి (బయలుదేరే ) ప్రారంభమయ్యే మొట్ట మొదటి రైలు

**అనంతపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త బ్యూరో**




పార్లమెంట్ సమావేశాల్లో మాట్లాడు తున్న అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజల చిరకాల కోరిక అనంతపురం నుంచి మొట్టమొదటి రైలు బయలుదేరే అవకాశంను కేంద్ర ప్రభుత్వం కల్పించింది. అనంతపురం పార్లమెంట్ సభ్యుడు అంబికా లక్ష్మినారాయణ నిరంతర కృషి తో ఫలితం వచ్చింది. అందులో భాగంగా శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం బెంగళూరు రైలును ప్రశాంతి నిలియం నుంచి బదులు అనంతపు రం నుంచి బయలుదేరే విధంగా ఉత్తర్వులు జారి కావడం విశేషం. ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి సామాన్య ప్రజల అనేక సంవత్సరాల కోరికకు భారత రైల్వే శాఖ స్పందించింది. శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం నుంచి బెంగళూరుకు నడుస్తున్న రైలును అనంతపురం వరకు పొడిగిస్తూ కేంద్ర రైల్వే బోర్డు 2025 ఏప్రిల్ 15న అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సుస్థిర నిర్ణయం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ నిరంతర కృషితో, పట్టు, నిబద్ధతతో సాధ్యమైంది అని చెప్పవచ్చు. ప్రజల ప్రయాణ అవసరాలను దృష్టిలో పెట్టుకొని, పార్లమెంట్ సమావేశాల్లో డిమాండ్ చేసి అనేకసార్లు దక్షిణ మధ్య రైల్వే, దక్షిణ పశ్చిమ రైల్వే జనరల్ మేనేజర్లను కలిసి, పుట్టపర్తి బెంగళూరు రైలును అనంతపురం వరకు పొడిగించాల్సిన అవసరాన్ని పలుసార్లు ఎంపీ అంబికా లక్ష్మినారాయణ వివరించారు. ఈ విషయాన్ని పరిష్కరించేందుకు కేంద్ర రైల్వే సహాయ మంత్రి వీరన్న సోమన్నను వ్యక్తిగతంగా కలుసుకొని, ఆయన్ను ఈ అంశంలో జోక్యం చేసుకుని పుట్టపర్తి బెంగుళూరు రైలును అనంతపురం వరకు పొడిగించాలని కోరారు. వారి సహకారంతో, రెండు రైల్వే జోన్‌లను ఒప్పించి, ఎప్పటినుంచో ఎదురు చూస్తు న్న అనంతపురం ప్రజలకు రై లు సౌకర్యాన్ని పూర్తిగా అం దజేయ గలిగారు. ఈ పొడిగింపు వల్ల ఇకపై అనంతపురం నుంచి బెంగళూరు వెళ్లేందుకు సులభం గా ప్రయాణించవచ్చు. ఇది సామాన్య ప్రయాణి కులకు మాత్రమే కాకుండా విద్యా ర్థులు, ఉద్యోగులు, వ్యాపార వర్గాలకు ఎంతో ఉపశ మనం కలిగించనుంది. ఇప్పటి వరకు ఉన్న స్టాపేజ్‌తో పాటు సోమే శ్వర, విధురాసత్రం, కొత్త చెరు వు, బాసంపల్లె, చిగిచెర్ల, జంగాల పల్లె, ప్రసన్నాయ నపల్లి స్టేషన్లలో కూడా ఈ రైలు స్టాపింగ్ సదుపాయం ఇస్తూ ఈ పొడిగింపు ప్రయాణ మార్గంలో కలపబడ్డాయి. ఈ రైలు పొడిగింపు అనంత పురం జిల్లాకు ఆర్థిక, సామాజిక ప్రగతికి ఊతమిచ్చే నిర్ణయం కావడమే కాకుండా, రవాణా అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలవనుంది. ఈ సందర్భంగా అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. భారత ప్రభుత్వ రైల్వే శాఖకు, రైల్వే అధికా రులకు, కేంద్ర సహాయ మంత్రికి ధన్య వాదాలు తెలియజేస్తూ.. అతి త్వరలోనే కేంద్ర రైల్వే మంత్రి చేతుల మీదుగా ఈ సేవ త్వరలోనే అమలులోకి రానుందని తెలిపారు. ఈ రైలు అనంత పురం స్టేషన్ నుండి మధ్యాహ్నం గం 2.10 నిముషాలకు బయలుదే రి సాయంత్రం 7 గంటలకు బెంగళూరు స్టేషన్ చేరుకుంటుంది అని ఆయన తెలిపారు..

# సోలార్ ప్రాజెక్టుల భూసేకరణను వేగంగా పూర్తి చేయండి

## - జిల్లా కలెక్టర్ టీఎస్.చేతన్

**శ్రీసత్యసాయిజిల్లా, ఏప్రిల్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:**



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఎస్‌పి వి.రత్న

ప్రభుత్వ పథకాల ప్రగతి సాధనలో వందశాతం లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం ఉదయం విజయవాడ ఏపీ సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉచిత ఇసుక సరఫరా, సోలార్ ప్రాజెక్టులకు భూసేకరణ, సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల ఫిల్లింగ్ యాక్షన్ ప్లాన్, త్రాగునీటి సరఫరా, సానుకూల ప్రజా అవగాహన, ఎంఎస్‌ఎమ్‌ఈల సర్వే మరియు నియోజకవర్గాలలో ఎంఎస్‌ఎమ్‌ఈ పార్కుల ఏర్పాటు, స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షనిర్వహించి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. స్థానిక శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి కలెక్టరేట్ లో ఉన్న వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ టి యస్ చేతన్, ఎస్పీ వి.రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. వీసీ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఈనెల 19న మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఈ మాసంలో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని చెప్పారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని... దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పీఎం కుసుమ్ కార్యక్రమం ద్వారా జిల్లాలో సోలార్ ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేసవిలో జిల్లాలో ఎక్కడ కూడా త్రాగు నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు ముందస్తుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇందుకు తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవిలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను వనరుల ద్వారా పూర్తిగా నింపుకోవాలని సూచించారు. నీటి రవాణా అవసరమైన ప్రాంతాలలో ఏదైనా సమస్య వస్తే వెంటనే స్పందించి పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు. పశువులకు నీటి తొట్టెల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న కూడా ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలపై ప్రజా సానుకూల అవగాహనను పెంచాలి. చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రజలలో తగిన అవగాహన కల్పించి సానుకూల దృక్పథం పెరిగేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలో చేపట్టిన ఎంఎస్‌ఎమ్‌ఈల సర్వేను పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఉద్యం డేటా మరియు ఎంఎస్‌ఎమ్‌ఈ డేటా తేడాలు ఉండరాదన్నారు. ఉద్యం పోర్టల్లో ఉన్న అర్హత కలిగిన యూనిట్లు అన్ని ఎం ఎస్ ఎం ఈ సర్వే పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు

# 50 మందికి వైద్య పరీక్షలు

హిందూపురం టౌన్ ఏప్రిల్ 17 ప్రభాతవార్త


దంత పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ భూపాలం విజయబాబు

పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న వెంకటేశ్వర వృద్ధాశ్రమం, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం నిర్వహించిన వైద్య శిబిరంలో 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ వైద్య శిబిరంలో కంటి పరీక్షలు, ఆర్థోపెడిక్, దంత పరీక్షలు, గైనకాలజీ సంబంధించి పరీక్షలతో పాటు తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి ఐడిఏ కూడా మద్దతు తెలిపినట్లు ఇండియన్ డెంటల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు విజయ్ బాబు తెలిపారు. ఉచిత వైద్య శిబిరాన్ని డిఎంఅండ్ హెచ్ఓ ఫిరోజాబేగం సందర్శించారు ఈ కార్యక్రమంలో వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై హర్షం


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గంగాధర్

హిందూపురం ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఎస్సీ ఉపవర్గీకరణ బిల్లుకు క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయమని ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్రడైరెక్టర్ గంగాధర్ అన్నారు. గురువారం హిందూపురం పట్టణంలోని ప్రెస్క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా గంగాధర్ తదితరులు మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వం సమీ సాధ్యమని చంద్రబాబు మరోసారి రుజువు చేశారని అన్నారు. త్వరలో విడుదల చేయనున్న డీఎస్సీ నోటిఫికేషన్ డీఎస్సీ నోటిఫికేషన్ తోనే విద్య ఉద్యోగ రిజర్వేషన్లు సమానంగా అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మాదిగలు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటారని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకురాలు రామాంజనమ్మ, నాగార్జున దళితులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో రెఫరల్ అవగాహన సదస్సులు.

రాయదుర్గం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:


అవగాహన కల్పిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు..

పట్టణంలోని 19వ వార్డులోని అంగన్వాడీ కేంద్రం లలో గురువారం తల్లిపాలు ప్రాముఖ్యత గురించి మరియు పరిశుభ్రత అంశాలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పుట్టే బిడ్డలలో కలిగే ఇన్ఫెక్షన్ గురించి శిశువుల తల్లులకు అవగాహన కల్పించారు. చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, పుట్టిన బిడ్డలను ఎలా పరిరక్షించుకోవాలనే అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ నెల 16 నుండి 19వ తేదీవరకు జరిగే అవగాహన కార్యక్రమంలో భాగంగా పలు అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ అంజినమ్మ, అంగన్వాడీ కార్యకర్త డి.విజేత, హెల్పర్ కొల్లమ్మ, అంగన్వాడీ పిల్లలు, కిశోర బాలికలు, తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా ఉద్యోగులు మెరుగైన సేవలు అందిద్దాం

కణేకల్లు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:


ఏపిఎన్జిఓ కార్యదర్శిని కలిసిన దృశ్యం.

ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా ఉద్యోగులుగా మెరుగైన సేవలు అందిద్దామని రాష్ట్ర ఏపిఎన్జిఓ అధ్యక్ష కార్యదర్శి శివారెడ్డి, కామ్రేడ్ విద్యాసాగర్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గురువారం ఏపిఎన్జిఓ అధ్యక్ష కార్యదర్శులను ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ ఉద్యోగుల సంఘం సహా అధ్యక్షులు పెనుబోలు, శంకర్, జిల్లాట్రెజరీ ఉద్యోగుల కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా కిషోర్చౌదరి, ఎస్టిఓ అనంతయ్య, మహేష్రెడ్డి, హాబిభ, రత్నమ్మ 11మంది జూనియర్ అకౌంటెంట్స్ పాల్గొని వారిసమస్యలు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఉద్యోగుల విషయాలు అన్ని తీసుకొని వెళ్తామని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన విద్యాసాగర్ని చల్లా కిషోర్చౌదరి అభినందనలు ఆలాగుననే త్వరలో రాష్ట్ర అధ్యక్షులుగా కూడా ఎన్నిక కావాలి అని ఆకాంక్షిస్తూ తెలుపగ, ఆయన చల్లా కిషోర్ చౌదరి సామాజిక, ఉద్యోగ, వినియోగ దారుల సేవలకు అభినందించి సన్మానించారు.

# పట్టణంలోని హనుమంతప్ప కుంటలో గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యం

రాయదుర్గం రూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న హనుమంతప్ప కుంటలో గురువారం ఉదయం గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యమైంది. ఉదయం పూట బహిర్భూమికి వెళ్లిన కొందరు యువకుడు ఆ మృతదేహాన్ని గుర్తించారు. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. నల్లటి షర్టు, జీన్స్ ఫ్యాంటు వేసుకొనిఉన్న యువకుడివయస్సు సుమారు(26) ఉండవచ్చని తెలిపారు. ఆ యువకుడు ప్రమాదవశాత్తు మృతి చెందాడా లేక ఎవరైనా హత్యచేసి పడేశారన్న విషయం పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

# పంటనష్టం పై సమగ్ర నివేదిక పంపండి....

## వ్యవసాయ అధికారులను ఆదేశించిన కాలవ

రాయదుర్గం రూరల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:


అగ్నికి ఆహుతైన మొక్కజొన్న పంట

అగ్ని ప్రమాదంలో పంట నష్టపోయిన మండలంలోని కదరంపల్లిరైతు కుమారస్వామిని ప్రభుత్వంతరుపున ఆదుకొంటామని ప్రభుత్వంవిప్ కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. పంటనష్టంపై వివరాలు సేకరించి ప్రభుత్వానికి సమగ్రనివేదిక పంపాలని వ్యవసాయ అధికారులను ఆయన ఆదేశించారు. మండలంలోని కదరంపల్లి గ్రామానికిచెందినరైతు గొల్ల కుమారస్వామి 9ఎకరాల్లో సాగుచేసిన మొక్కజొన్న తోటకు గురువారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. పంట కోత దశలో నిప్పు అంటించడంతో దాదాపు ఐదు ఎకరాల్లోన్ల పంట పూర్తిగా అగ్నికి ఆహుతైంది. స్థానికులు గమనించి అగ్నిమాపక శాఖ అధికారులకు తెలుపగా వారువచ్చి మంటలను అదుపు చేశారు. ఈలోగానే చాలా వరకు పంట కాలిపోయింది. విషయం తెలుసుకున్న రాయద్గుం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తపరించారు. రైతు చేతికొచ్చిన పంట కళ్ళముందే కాలిపోవడం ఎంతగానో కలిచి వేసిందన్నారు. రైతు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, తప్పక పరిహారం అందేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

# నవోదయం 2.0లో భాగంగా నాటుసారా స్వాధీనం

బెలుగుప్ప, ఏప్రిల్ 17 ప్రభాతవార్త


స్వాధీనం చేసుకున్న నాటుసారాను, బెల్లం ఊటను చూపుతున్న పోలీసులు

అనంతపురం ఆఫ్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు నాటుసారా నిర్మూలన కొరకు ప్రభుత్వం నిర్దేశించిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ఎలగల వంక తాండ, బూదవర్తి, రమణేపల్లి గ్రామాలలో దాడులు నిర్వహించి 7 లీటర్ల నాటుసారా, 315 లీటర్ల నాటుసారా తయారీకి పనికివచ్చే ఊటను ధ్వంసం చేసినట్లు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ హసీనాబాను తెలిపారు. ఈ దాడుల్లో లక్ష్మిసుహాసిని, జయనాథ్రెడ్డి, ఎం.కృష్ణమూర్తి, జి.శంకర్నారాయణ, ఎం.సుధాకర్, ఐ.పేరునాయక్, ఎం.నరసరాజు, ప్రతాప్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు చెల్లించండి

బెలుగుప్ప, ఏప్రిల్ 17 ప్రభాతవార్త


మాట్లాడుతున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు

మండలంలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఎఎన్ఎం ఉద్యోగులతో సమానంగా 23 శాతం వేతన సవరణ చేయాలని, ఆరోగ్య కేంద్రం అద్దె, ఎలక్ట్రిసిటీ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్చేశారు. ప్రతి నెల రావలసిన ప్రోత్సాహకాలు ఇవ్వడం లేదని ఫలితంగా తమకుటుంబాలు ఆర్థికంగా చాలాఇబ్బందులకు గురవుతున్నామన్నారు. న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# కేజీబీవీల్లో 100-శాతం ఉత్తీర్ణతకి కృషిచేయాలి..

## ఏపీసి డాక్టర్ పి దేవరాజు

కొత్తచెరువు ఏప్రిల్ 17 ప్రభాతవార్త.


కేజీబీవీ ప్రిన్సిపాల్లకు ఇంటర్మీడియట్ ఫలితాలపై సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని కేజీబీవీలో ఇంటర్మీడియట్ లో విద్యార్థుల కు మంచి విద్యను అందిస్తూ వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థినిలు 100 శాతం ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ పి దేవరాజ్ ప్రిన్సిపాల్ లకు ఆదేశించారు శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నం సమగ్ర శిక్ష కార్యాలయంలో గురువారం 30 కేజీబీవీలు ప్రిన్సిపాల్స్ ఇంటర్మీడియట్ ఫలితాలపై సమావేశం నిర్వహించారు సమగ్ర శిక్ష ఏపీ సి డాక్టర్ పి దేవరాజ్, జి సి డి ఓ సంపూర్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి జిల్లాలోని 30 కేజీబీవీ ల ప్రిన్సిపాల్ ను హాజరయ్యారు ఈ సందర్భంగా ఏపీసి మాట్లాడుతూ కేజీబీవీలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి నాణ్యమైన ఆహారం అందించాలి కేజీబీవీలో విద్యా ఆ భ్యసిస్తున్న కేజీబీలలో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉంచుతూ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీలో బాలికలకు ఆత్మ రక్షణ కోసం క్రీడలపై శిక్షనివ్వాల న్నారు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ఇంటర్మీడియట్ ఫలితాలు గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం ఫలితాలు ఆశాజనకంగా రావడం జరిగింది అన్నారు 2024 25 విద్యా సంవత్సరం లో జిల్లాలో 12 కేజీబీవీలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది ఆ కేజీబీవీ ప్రిన్సిపాల్ లను, అధ్యాపక బృందం ను విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు వచ్చే202526 విద్యా సంవత్సరం జిల్లా లోని అన్ని కేజీబీవీ లలో ఇంటర్మీడియట్ 100 శాతం ఉత్తీర్ణత సాధించేందు కి కృషి చేయాలని ప్రిన్సిపాల్స్ కి ఏపీసి ఆదేశించారు

# ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

## డిపో ఎదుట ఎన్ఎంయూ నిరసన

ధర్మవరం, ఏప్రిల్ 17(ప్రభాతవార్త)


ఆర్టీసీ డిపోఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఎన్ఎంయూ నాయకులు

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని నేషనల్ మజూర్ యూనియన్ రీజనల్ చైర్మన్ ముత్యాలప్ప డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గురువారం ఆర్టీసీ డిపో ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ....1/2019 సర్క్యూలర్ను అమలుచేయాలని డిమాండ్చేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పలు మార్లు వినతిపత్రాలు అందజేసిన యాజమాన్యం పట్టించుకోలేదన్నారు. అక్రమ సస్పెన్షన్, రిమూవల్ ఆపాలని, ఈహెచ్ఎస్ స్థానంలో పాతవైద్య విధానాన్ని పునరుద్ధరించాలని, గ్యారేజ్ ఉద్యోగుల ఆపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని, మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీఓ ప్రకారం పిల్లల సంరక్షణ కోసం సెలవులను మంజూరు చేయాలని డిమాండ్చేశారు. గతనాలుగేళ్లగా నిలిచిపోయిన ప్రమోషన్సును ఇవ్వాలని, అనారోగ్యసమస్యలతో బాదపడుతున్న ఉద్యోగులకు ఓడీ డ్యూటీలు కేటాయించాలని డిమాండ్చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూ జోనల్ నాయకులు ఏఆర్రావు, రీజనల్ నాయకులు జీవై నాగప్ప, దుర్గాప్రసాద్, గ్యారేజ్ అధ్యక్షులు, కార్యదర్శులు కుమార్,హరి, డిపో నాయకులుహనుమాన్, మధు, ప్రభాకర్, వైవీఎన్రెడ్డి, పీఎసన్, గోపాల్, మంజునాథ్ పాల్గొన్నారు.

# నేడు మడకశిరలో మంత్రుల పర్యటన

మడకశిర ఏప్రిల్ 17 ప్రభాతవార్త;

నేడు మడకశిర నియోజకవర్గంలో విద్యుత్ నూతన సబ్స్టేషన్ల ప్రారంభోత్సవం మరియు విద్యుత్ నూతన సబ్స్టేషన్లకు శంఖుస్థాపన కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రులు వస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గురువారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, జిల్లా ఇంఛార్జ్ రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్. బీసీ వెల్ఫేర్ చేనేత జౌళి శాఖా మంత్రి సవితమ్మ, హిందూపురం ఎంపి బికే.పార్థసారథిలు విచ్చేయుచున్నారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యుత్ సబ్స్టేషన్ల ప్రారంభోత్సవాలు శంఖుస్థాపన కార్యక్రమాలు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జిల్లా మినరల్ ఫండ్ గౌవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

అనంతపురం కలెక్టరేట్లో మినీ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం నిర్వహించిన జిల్లా మినిరల్ ఫండ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్కుమార్ ఐఎఎస్, సహచర ఎమ్మెల్యేలు, పార్లమెంట్ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పాల్గొన్నారు.

# మైసూరు సర్వధర్మ ఆశ్రమ పవిత్రతను భగ్నం చేస్తున్నది ఎవరు....?


విలేఖర్లతో మాట్లాడుతున్న ట్రస్ట్ సభ్యులు.

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

శ్రీ సద్గురు అన్వర్ ఆనందస్వామి దివ్య ఆశీస్సులతో మరియు స్వామివారి ఆశేషమైన భక్త బృదం సహకారంతో మైసూరు సమీఎపాన కావేరి నది తీరాన బెలగోలలో సర్వధర్మ ఆశ్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, శ్రీశ్రీ అన్వర్ ఆనంద స్వామి ఆశ్రమంలో ప్రతి నిత్యం దైవ సంబంధించిన కార్యక్రమాలు, సర్వధర్మాలు ఒకటేనచ్చు శిక్షణ బృందానికి ధర్మపద్ధతిలో నడవాలని బోధిస్తూ ఆశ్రమాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడం జరిగిందని, ఇలా ముందుకి జరుగుతున్న తరుణంలో స్వామివారు శివ జీవైక్యం పొందారని, అప్పుడు ఉన్న ట్రస్ట్ ఛైర్మెన్ నరసింహప్ప, ట్రస్ట్ మెంబర్స్ శిష్య బృందము మరియు స్వామివారి ధర్మపత్ని పార్వతి మరియు అందరి ఏకాభిప్రాయంతో అన్వర్ ఆనందస్వామి ఏకైక వారసుడు కబీర్ కిరణ్స్వామికి పీఠాధిపత్యం ఇవ్వాలని ముక్త కంఠంతో అందరూ అంగీకరించినట్లు అన్వరానంద స్వామి ట్రస్ట్ సభ్యులు బి.వి. కుళ్ళాయప్ప, సుధాకర్, కేకేటి వెంకటేశులు, ప్రభాకర్నాయుడు, ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం వారు విలేఖర్లతో మాట్లాడుతూ కిబీర్ కిరణ్స్వామి ఉన్నత విద్యాభ్యాసం కోసం విదేశాలకు వెళ్లారని నిర్ణయించుకున్నారని, దానికి పార్వతీదేవి అంగీకరించారన్నారు. అప్పుడు మాతాజీకి ఆశ్రమ సంరక్షకురాలుగా నియమించడం జరిగిందని, కొన్ని సంవత్సరాలు మాతాజీ ఆశ్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. తదనంతరం మాతాజీ అనారోగ్య పరిస్థితిలో ఉన్నప్పుడు అన్వర్ ఆనందస్వామి పెద్ద కుమార్తె మమతమ్మ పార్వతిదేవి దగ్గరికి రావడం జరిగిందన్నారు. కొంతమంది శిష్య బృంద సహకారంతో మాతాజీ పర్వతీదేవి తో లోపాయకారంగా కోమాలో ఉన్నప్పుడు ఫోర్జరీ డాక్యుమెంట్ల మీద వేలిముద్ర వేయించి రిజిస్టర్ని ఇంటికి రప్పించుకొని ఈ ఆశ్రమం మాది అని తనకు తానుగా చలామణి అవ్వాలని దుష్ట బుద్ధితో చేయడం జరిగిందన్నారు. అదే సమయంలో కబీర్ కిరణ్స్వామి పరిస్థితుల దృష్ట్యా స్వదేశానికి తిరిగి రావడం జరిగిందని, అప్పటి నుండి ఆశ్రమంలో కబీర్ కిరణ్స్వామి అన్వర్ ఆనందస్వామి యొక్క వారసత్వాన్ని పీఠాధిపత్యాన్ని గురుతత్వాన్ని శిష్య బృందానికి అన్ని విధాల భక్తి మార్గంలో ముందుకు నడిపిస్తూ ఆశ్రమాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుతూ ముందుకు సాగుతుందన్నారు. కానీ మమతమ్మ కొద్దిమంది శిష్య బృందంగా ఏర్పడి ఈ పీఠము, ఈ ఆశ్రమ పీఠాధిపత్యం మమతమ్మకి చెందుతుందని న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగిందన్నారు. అప్పటి నుండి న్యాయస్థానం వారి యొక్క ఆఫీలను తిరస్కరిస్తూ వచ్చిందని, వారిని కింద కోట్లు తిరస్కరించడం వారు ఆఫీలు చేసుకుని పైకోటికి వెళ్లడం ఇలా మరలా జరుగుతూనే వస్తోందన్నారు. ఈ తరుణంలో ఉగాధి పర్వదినం రోజున మమతమ్మ శిష్య బృందం అని చెప్పకొనే కొద్ది మంది అరాచకవాదులు అక్కడికి వెళ్లి నానా రభస చేయడం జరిగిందన్నారు. ఈ సమయంలో అక్కడే ఉన్న స్వామి శిష్య బృందం పోలీసుకి సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి ఆ అల్లరి మూగలను అక్కడి నుంచి ఖాళీ చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా మరలా ఈ యొక్క సమస్య పైన న్యాయ వ్యవస్థలలో ఉన్నందున ఈ సమస్య గురించి బయట ఎక్కడా ప్రస్తావించరాదని, బహిరంగంగా ఎక్కడ వెలవర్చకూడదని, కానీ వారు చట్టాన్ని ఉల్లంఘించి న్యాయస్థానంలో ఉన్న సమస్యను అని విస్మరించి ప్రెస్ మీట్లు పెడుతూ ప్రెస్నోట్లు విడుదల చేస్తూ వేలాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా బహిరంగంగా మాట్లాడుతూ ఎంతో ఆరాధ్య దైవంగా బావించే స్వామి వారిని ఏక వచనంతో సంబోదిస్తూ ఆశ్రమ ప్రతిష్ఠలను భ్రష్టు పట్టిస్తూ వికృతానందం పొందుతున్నారన్నారు. ఈ విధంగా అసత్య ప్రచారాలు, వ్యక్తిగత దూషణ చేసే ప్రతి ఒక్కరి పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వారు తెలిపారు.

# గ్రామదట్ల రెండవ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవాలు.

రాయదుర్గం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:


అవగాహన కల్పిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు.

రాయదుర్గం మండల పరిధిలోని గ్రామదట్ల రెండవ అంగన్వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహార పక్షోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్, అలాగే టి. వీరాపురం ఒకటి, రెండు, మూడు అంగన్వాడీ టీచర్లు రాధా, హేమలత, సరస్వతి, వనజ, అనుమక్కలు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులను, సమావేశపరిచి పౌష్టికాహార ప్రాముఖ్యత గురించి మరియు చౌకగా దొరికే పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాల గురించి, లోప పోషణలో ఉన్న పిల్లలకు ఏ విధమైన ఆహారాన్ని ఇవ్వాలని అనే విషయాలను తెలియజేశారు. గర్భవతిగా నమోదైనప్పటి నుంచి పిల్లలకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు తల్లిపాలు ప్రాముఖ్యత మరియు ఆహారంలో వైవిధ్యత వ్యాధి నిరోధక టికాలు గురించి సున్నా నుండి రెండు సంవత్సరాల వయస్సులో మెదడు అభివృద్ధి పెద్దవారిలో 75% ఉంటుందని కాబట్టి ఆ వయస్సులో పిల్లలను లోప పోషణకు గురికాకుండా చూసుకోవాలని తల్లులకు తెలియజేశారు.

# రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (ఎస్ ఏపి) - 2025 వేసవి క్రీడా శిబిరాల కోసం ప్రకటన

## జిల్లా క్రీడా శాఖ అధికారి ఉదయ భాస్కర్

సత్య సాయి జిల్లా వైద్యము ఏప్రిల్ 17 ప్రభాతవార్త:

రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (ఎస్ ఏ ఏ పి) రాష్ట్రవ్యాప్తంగా 2025 మే 1 నుండి మే 31 వరకు వార్షిక వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించిందని జిల్లా క్రీడా సాధికారగా అధికారి ఉదయభాస్కర్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు.ఈ శిబిరాలు 202526 సంవత్సరానికి సంబంధించి 8 నుండి 14 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు నిర్వహించబడతాయనీ, రాష్ట్రవ్యాప్తంగా 1300 శిబిరాలు ఏర్పాటు చేయబడతాయి, ప్రతి శిబిరంలో 25 మంది బాలురు మరియు 25 మంది బాలికలు పాల్గొనగలుగుతారు.ఈ కార్యక్రమం ద్వారా మొత్తం 65,000 మంది ఆటగాళ్లను చేరవేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. ప్రతి జిల్లాలో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో 50 శిబిరాలు నిర్వహించబడతాయనీ. చిన్న వయస్సులోనే ప్రతిభావంతులైన ఆటగాళ్లను గుర్తించడం.వారిలో క్రీడా పట్ల ఆసక్తి పెంపొందించడం.వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అభివృద్ధి చేయడం.అన్ని జిల్లా క్రీడా అభివృద్ధి అధికారులు, జిల్లా క్రీడలు ఆటల సంఘాలు, పాఠశాల ఆటల సమాఖ్య కార్యదర్శులు కలిసి తగిన శిబిర వేదికలను గుర్తించా లన్నారు.2025 ఏప్రిల్ 17 నాటికి తమ జిల్లా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో జరిగే శిబిరాల ప్రతిపాదనలు ఎస్ ఏ ఏ పి కి సమర్పించా లన్నారు.ప్రభుత్వ మరియు ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడా వికాస కేంద్రాల శిక్షకులు, సీనియర్ క్రీడాకారులు మరియు ఉత్సాహవంతులైన ఇతరులు ఈ వేసవి శిబిరాలను నిర్వహించేందుకు ఈ నెంబర్కు సంప్రదించి 9849421462 నమోదు చేసుకోవాలన్నారు.

# కార్పెంటర్లకు అండగా ఉంటాం

## -ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం


ఎమ్మెల్యేకు ఆయన ప్రతిమను అందచేస్తున్న కార్పెంటర్లు

గుంతకల్లు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

కార్పెంటర్లకు అండగా వుంటామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. గురువారం ఈద్గా ఫంక్షన్ హాల్లో "కార్పెంటర్స్ ఐకమత్య సమితి" ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పెంటర్లు ఎమ్మెల్యే, ఆయన సోదరులు నారాయణస్వామిని పూలమాలలు, శాలువాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం చెక్కతో మలిచిన ఎమ్మెల్యే ప్రతిమను ఆయనకు కానుకగా అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం విశ్వకర్మ పథకం కింద కార్పెంటర్లకు ఉచిత శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లను మంజూరు చేస్తుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, నాయకులు హనుమంతు, గుమ్మనూరు వెంకటేష్, మాజీ కౌన్సిలర్లు అంజి, తలారి మస్తానప్ప, నాయకులు గుజరీ మహమ్మద్ఖాజా, నందీశ్వర్, కార్పెంటర్స్ ఐకమత్య సమితి గౌరవ సభ్యులు శిల్పి బాష, టెంకాయల యూసుఫ్, షెక్షావలి, పప్పూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఉద్యాన పంటలకు ప్రభుత్వ సబ్సిడీ 90 శాతం

## - జిల్లాలో 1,244 హెక్టార్లలో రైతులకు చేయూత

## - ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్

గోరంట్ల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త


పండ్ల తోటను పరిశీలిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యాన శాఖ, ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా డ్రిప్పు, స్ప్రింక్లర్లను చిన్న, సన్నకారు రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తుందని, ఐదు ఎకరాల వరకు 90 శాతం సబ్సిడీతో అదేవిధంగా 10 ఎకరాలుపైన వున్న రైతులకు 2024-25 సత్యసాయి జిల్లాలో 12,44 హెక్టార్లతో రైతులకు సౌకర్యం కల్పించడం జరిగిందని, ఇందులో భాగంగానే గోరంట్ల గ్రామానికి చెందిన షేక్ అజంతుల్లా అనే రైతుకు 3.70 ఎకరాలకు 90 శాతం సబ్సిడీతో మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే గురువారం ప్రాజెక్టు డైరెక్టర్ ఏపీఎంఐపి సుదర్శన్, రైతులు, కంపెనీ ప్రతినిధి నాగరాజు డ్రిప్పులు, తోటను సందర్శించారు. ఈ డ్రిప్పు సిగ్నెట్ కంపెనీ ద్వారా ఇవ్వడం జరిగిందని కావునా జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులు డ్రిప్పులను ఉపయోగించుకోవాలని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన



కార్మికులు ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఆర్టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎంయు ఆధ్వర్యంలో గుత్తి ఆర్టిసి డిపో ఎదుట గురువారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్టీసి ఉద్యోగుల భద్రత 1/2019 సర్కులర్ను అమలు చేయాలని, అక్రమ సస్పెండ్లను ఆపాలి డిమాండ్ చేశారు. గత నాలుగేళ్లుగా నిలిచిపోయిన ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి ఎన్.వి రాముడు, గ్యారేజ్ కార్యదర్శి శంకరయ్య, ప్రెసిడెంట్ గోపాల్, రీజనల్ మెంబెర్ జెఎస్ గౌడ్, జాయింట్ సెక్రటరీ బాబు, కె.ఆర్ ప్రసాద్, జి.ఎస్ వలి, మధు, బిఎన్ దేవ్, కంట్రోలర్ గోపాల్ పాల్గొన్నారు.

# నాగలాపురంలో 7వ పౌష్టికాహార పక్షోత్సవం...

డి.హీరేహాళ్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:


తల్లులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండలంలోని నాగలాపురం గ్రామం లో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో గురువారం 7వ పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సూపర్వైజర్ బి.నాగరత్న 1000 రోజుల సంరక్షణ గురించి వివరించారు. అనంతరం నాగరత్న మాట్లాడుతూ మొదటి 1000 రోజుల గర్భస్థదశనుండి 2సంవత్సరాలవరకు సంరక్షణ శ్రద్ధ వహించాలన్నా రు. లబ్దిదారులు స్వయంగా తమంతట తామే(పోషణ్ ట్రాక్టర్)లో నమోదు చేసుకునే విధానం పట్ల ప్రచారం చేయాలన్నారు. కమ్యూనిటి ఆధారిత నిర్వహణ కార్యక్రమం(సిఎంఏఎం)అమలు చేయడం ద్వారా పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకునేలా చేయాలని ఈ విషయాలపై తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లావణ్య, ఎంపిహెచ్ఓ ఖాదర్, పి.అనురాధ, డి.రుక్మిణి, కె. ధనలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ మరియు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

03ATP17_03ATP17.qxd 17-04-2025 PM 11:18 Page 1



# దళిత మహిళ టీచర్ కు న్యాయం చేయాలి
## - ఎస్సీ ఎస్టీ ప్రత్యేక గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు వినతి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

దళిత మహిళా టీచర్ మహేశ్వరికి పోస్టింగ్ ఇచ్చి న్యాయం చేయాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎల్లన్న గురువారం ఎస్సీ ఎస్టీ ప్రత్యేక గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష నుంచి గత జులై లో రీప్యాట్రేషన్ అయిన 7 మంది టీచర్లలో గత డీఈవో వరలక్ష్మి రూ.లక్షల లంచంగా తీసుకుని ఇద్దరు తెలుగు టీచర్లు ఎఎంఒ ఆర్.మాధవ రెడ్డి, ఎసిఎంఒ ఇ.గోపాలకృష్ణ లకు నిబంధనల ప్రకారం వారు పని చేసిన ఎంపియుపిఎస్ కాదలూరు డీహీరేహల్, జడ్పిహెచ్ఎస్ హావలిగా విడపనకల్ పరిసర ప్రాంతాలను కేటాయించవలసి ఉండగా, చట్టానికి రూల్స్‌కు వ్యతిరేకంగా విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులను పక్కనపెట్టి నిబంధనలకు వ్యతిరేకంగా వారు గతంలో పనిచేసిన మండలాలైన డి హీరేహల్, విడపనకల్ ప్రాంతాలలో అనేక ఖాళీలు ఉన్నప్పటికీ కూడా వారికి అనంతపురానికి దగ్గరలో జడ్పీహెచ్ ఎస్ హంపాపురం (15కి.మీ) మరియు జడ్పీహెచ్ఎస్ సింగనమల(20కి.మీ) స్థానాలను కేటాయించడం జరిగిందన్నారు. కానీ ఒక దళిత మహిళ టీచర్ వి.మహేశ్వరి ఎస్ఎ పిఎస్ అభ్యర్ధనను పక్కనపెట్టి అన్యాయంగా ,వివక్ష పూరితంగా వ్యవహరించడం జరిగిందన్నారు. అనంతపురం జిల్లా విద్యాశాఖలో చట్టాలు, రూల్స్ అగ్రవర్ణాలకు లేవన్నట్లు కేవలం దళితులకు మాత్ర మే వర్తింపాజేస్తూ వివక్ష పూరితంగా వ్యవహరించడం జరుగుతోందన్నారు. ఈ విషయం పైన ప్రస్తుత డిఈఓ ని ఎన్నిసార్లు సంప్రదించినా కూడా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అంతేకాకుండా ప్రస్తుత డీఈఓ ప్రసాద్ బాబు రాష్ట్ర విద్యాశాఖ కమిష నర్ ఉత్తర్వులను నిబంధనలను పక్కనపెట్టి ప్రలోభాలకు లోనై అనేక నియామకాలు చేపట్టడం జరిగిందని ఆరోపించారు. డిసిఇ బి సెక్రెటరీగా జూనియర్ ప్రధా నోపాధ్యాయుడైన గంధం శ్రీనివా సులు నియామకం చేశారని, శ్రీ సత్య సాయి జిల్లా రొల్ల మండ లానికి చెందిన ఎస్‌జి టి టీచర్ మంజు నాథ్‌ను అనంతపురం జిల్లాలో అర్హులు ఎవరు లేరన్నట్లు ఏకపక్షంగా తన డీఈవో కార్యాలయం ఏపీఓగా నియమించడం, జిల్లా విద్యాశాఖ కార్యాల యం ఏఎంఓ, ఏపీవోలుగా కమిషనర్ ఉత్తర్వులకు వ్యతి రేకంగా పనిచేసినటువంటి ఓబిరెడ్డి ఏఎస్ఓ నాగరాజు ఏ.పిఓలకు అనుకూ లమైన స్థానాలను విద్యాశాఖ కమిషనర్ ఉత్తర్వులకు విరుద్ధంగా కేటాయిం చడం జరిగిందన్నారు. ఈ విధంగా ప్రస్తుత డీఈవో కూడా ప్రలో భాలకు లోనై అగ్రవర్ణాల వారికి మాత్రమే కమిషనర్ ఉత్తర్వు లను పక్కనపెట్టి అవకా శాలు కల్పిస్తూ, ఇప్పటికే 8 సంవత్సరాలు ఒకే స్థానంలో పనిచేసిన దళిత మహిళా టీచర్‌కు అనంతపురానికి 60 కిలోమీటర్ల దూరంలో ఆమె భర్త పనిచేస్తున్న పెద్దవడుగూరుకు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి గుత్తి గర్ల్స్ హై స్కూల్ కేటాయిం చకపోవడం, గత 8 నెలలుగా ఎటువంటి జీతభత్యాలు లేకుండా మానసిక వేదనను అనుభ విస్తున్న మహిళా టీచర్‌పై వివక్షపూరితంగా వ్యవహరించడం జరుగుతు ఒదన్నారు. కాబట్టి తమరు దయ తలచి దళిత మహిళ టీచర్‌కు మానవతా దృకృథంతో న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాము.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# గ్రామీణ అభివృద్ధికి సహకరించండి...
## 16వ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ డాక్టర్ అరవింద్ కు జనసేన వినతి

అనంతపురం వైద్యం ఏప్రిల్ 17 ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించే గ్రామీణ అభివృద్ధికి గ్రాంట్ల పరిధిని పెంచి స్థిరమైన అభివృద్ధిని సాధించేందుకు సహకరించాలని అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్, తిరుపతి కార్పొరేటర్ ఎస్కే బాబు, రైల్వే కోడూరు సర్పంచ్ కారుమంచి సంయుక్త కోరారు. గురువారం తిరుపతి కలెక్టరేట్ లో నిర్వహించిన 16వ ఫైనాన్స్ కమిషన్ సమావేశంలో టి సి వరుణ్, తిరుపతి కార్పొరేటర్ ఎస్.కె బాబు రైల్వే కోడూరు సర్పంచ్ సంయుక్త లతో కలిసి ఆయన కమిషన్ అరవింద్ కు జనసేన పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు దీర్ఘకాల నిబద్ధతను ప్రదర్శిస్తూ 1959లో చట్టం ద్వారా పంచాయతీరాజ్ సంస్థలను స్థాపించిన భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానం కలిగి ఉందన్నారు. 1992 నాటి 73వ రాజ్యాంగ సవరణ గ్రామీణ స్థానిక సంస్థలను ప్రభుత్వం యొక్క మూడవ శ్రేణిగా గుర్తించిందని, మూడు దశాబ్దాల రాజ్యాంగ గుర్తింపు ఉన్నప్పటికీ గ్రామీణ స్థానిక సంస్థలు తమ చట్టబద్ధమైన విధులను నిర్వర్తించడంలో గణనీయమైన వనరుల పరిమితులను ఎదుర్కొంటూనే ఉన్నాయన్నారు.

ఆంధ్రప్రదేశ్లో రూరల్ లోకల్ బాడీస్ ఎదుర్కొంటున్న సవాళ్లను 16వ ఆర్థిక సంఘం దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆంధ్రప్రదేశ్లోని 13 జిల్లా పరిషత్‌లు 2026 నాటికి 26 కు విస్తరిస్తాయని, 660 మండల ప్రజా పరిషత్తులు ఇంటర్మీడియట్ స్థాయిలో ఉన్నాయని, 13,371 గ్రామ పంచాయతీలు గ్రామస్థాయిలో ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయం, పశుపోషణ, గ్రామీణ అభివృద్ధి, తాగునీరు, విద్య సాంఘిక సంక్షేమంతో సహా రాజ్యాంగంలోని షెడ్యూల్ 11 లో జాబితా చేయబడిన 10 కీలక విషయాల కోసం పి ఆర్ ఐ లకు అధికారాలను అప్పగిం చిందన్నారు. కావున 16వ ఆర్థిక సంఘం పలు విన్నపా లు చేసినట్లు తెలిపా రు.గ్రా ంట్ల పరిమాణాన్ని పెం చాలని వినతి....పరోక్ష పన్ను లను అధిగమించి ప్రత్య క్ష పన్నులు, జీఎస్టీ రాబడులు మరింత ఊపందుకోవడంతో ఈ పన్నులు మరింతగా పెరుగుతున్నందున, కేంద్ర పన్నుల విభజించదగిన పూల్‌లో 6 కి సమానమైన గ్రాంట్‌లను స్థానిక సంస్థలకు సిఫార్సు చేయాలని 16వ ఆర్థిక సంఘానికి విజ్ఞప్తి చేశారు. రూ.88,000 కోట్లు కోరిన నిధులు ఆంధ్రప్రదేశ్ జనాభాలో 71 ఉన్న గ్రామీణ పౌరులకు అవసరమైన సేవలను అందించడంలో మరియు కీలకమైన మౌలిక సదుపాయాలను నిర్వహించడంలో గ్రామీణ స్థానిక సంస్థలు తమ తప్పనిసరి బాధ్యతలను నిర్వర్తించగలుగుతాయి. తగిన వనరులతో గ్రామీణ స్థానిక సంస్థలకు సాధికారత కల్పించడం కేవలం రాజ్యాంగపరమైన బాధ్యత మాత్రమే కాదని, గ్రామీణ భారతదేశంలో సమ్మిళిత మరియు స్థిరమైన అభివృద్ధిని సాధించడానికి అవసరమైన వ్యూహమని గుర్తించాలని మేము కమిషన్‌ని కోరుతున్నాము. సిఫార్సు చేసిన గ్రాంట్ల పెరుగుదల గ్రామీణ స్థానిక సంస్థలు నాణ్యమైన ప్రాథమిక సేవలను అందించడానికి, క్లిష్టమైన మౌలిక సదుపాయాలను నిర్వహించడానికి వారి రాజ్యాంగ ఆదేశాన్ని నెరవేర్చడానికి వీలు కల్పిస్తుందన్నారు. అలాగే ఉపాధి హామీ పథకానికి అవసరమైన సహకారం అందించాలని.. అర్బన్ లోకల్ బాడీల అభివృద్ధికి కృషి చేయాలని జనసేన పార్టీ తరపున టిసి వరుణ్ 16వ ఆర్థిక సంఘం కమిషన్ చైర్మన్ అరవింద్ కు విజ్ఞప్తి చేశారు.



ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ కు వినతి పత్రాన్ని అందజేస్తున్న అహుడ చైర్మన్ టిసి వరుణ్

# అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి
## భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు)

అనంతపురం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో వివిధ వార్డుల్లో సొంత గృహాలు లేని నిరుపేదలు అనేకమంది నివసిస్తున్నారని వారికి వెంటనే ఇళ్ల పట్టాలు మంజూరు చేసి గృహాలను నిరిర్మంచి ఇవ్వాలని ఐఎఫ్‌టియు నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం తాహసిల్దార్ కార్యాలయం ముందర ధర్నా నిర్వ హించారు. అనంతరం వారు తెలియజేస్తూ.. ఈ ధర్నాను ఉద్దేశించి ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలలు అవుతున్నా.. ఇప్పటివరకు ఎన్ని కల్లో ఇచ్చిన హామీలను అమలు పరచకుండా తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ రాష్ట్రం అప్పుల్లో ఉందని వెంటనే సంక్షేమ పథకాలను అమలు పరచలేమని సంపదను సృషించి అప్పుడు సంక్షేమ పథకాలను అమలు పరుస్తామని బరితెగించి రాష్ట్ర ప్రజలను మోసం చేసే పద్ధతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడడం దుర్మార్గ మన్నారు. జగన్ ఇస్తున్న నవరత్నాల పథకాలు కంటే దానికి మించి ప్రజ లకు సంక్షేమాన్ని, అభివృద్ధిని చేస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని అధికాం ంలోకి వచ్చిన తర్వాత పేదల్ని మోసం చేసే పద్ధతిలో మాట్లాడుతుండటంతో ప్రజలు ఎన్డీఏ ప్రభుత్వం మీద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 18సం వత్సరాలు నిండిన మహిళలకు నెలకు రూ.1500 ఇంట్లో చదువుకునే ప్రతి పిల్లలకు తల్లికి వందనం కింద ప్రతి ఒక్కరికి రూ.15000, నిరుద్యోగ భృతి రూ.3000తోపాటు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించడం, మహిళ లకు ఉచిత బస్ సౌకర్యం అందిస్తామని ప్రకటించడం, రైతులకు పెట్టుబడి సాయం కింద రూ. 20,000 ఇస్తామని ప్రకటించడం, ఇవే కాకుండా మరో 134 హామీలను ప్రకటించి ఏ ఒక్కటే అమలు పరచకుండా రాజధాని, పోల వరం నిర్మాణం ఇవి తప్ప రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్ర మాలు లేవని ప్రభుత్వ యంత్రాంగం అంతా దీన్ని చుట్టూరే తిరుగుతూ ఉండడంతో ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం మీద తీవ్ర వ్యతిరేకత చూపడం జరుగు తోందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం ప్రకటిం చిన ఇండ్ల పట్టాలు, పక్కా గృహాలు, సూపర్ సిక్స్ పథకా లను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడతామని ప్రభుత్వానికి తెలియజేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా కమిటీ సభ్యులు ఎర్రి స్వామి, సురేష్, కమిటీ సభ్యులు దావీద్ నాగరాజు, సాంబ, తిరుపాల్, లింగమయ్య, నాగిరెడ్డి, నారాయ ణస్వామి తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఎఫ్‌టియు నాయకులు, ప్రజలు



తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న ఎఫ్‌టియు నాయకులు

# చీకటి వెలుగుల నుంచి విద్యా కుసుమాలను అందించే బాధ్యత గురువులది

అనంతపురం వైద్యం ఏప్రిల్ 17 ప్రభాతవార్తచీకటి నిండిన జీవితాలలో వెలుగులు నింపి విద్యా కుసుమాలు అందించే బాధ్యత గురువుల మీద ఎంతైనా ఉందని సర్వేపల్లి రాధాకృష్ణ నగర ప్రాథమిక పాఠశాల ప్రిన్సిపల్ ఎల్.సునీత పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ 50వ వర్ధంతి సందర్భంగా ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం అమె మాట్లాడుతూ గురువులను నేటి ఆధునిక కాలంలో మరిచిపోతున్న తరుణంలో గురువు యొక్క ఔన్నత్యాన్ని, గురువు యొక్క గొప్పతనాన్ని తెలుసుకోవాలని సర్వేపల్లి రాధాకృష్ణ ఆశయాలకు అనుగుణంగా నేడు గురువులంతా ఆయన బాటలో నడవాలని తెలిపారు. అలాగే ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి జి. ప్రిసిల్లా మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ వేడుకలు సందర్భంగా విద్యార్థులకు విద్యా సామాగ్రిని ఉచితంగా మా సంస్థ ద్వారా అందించడం సంతోషకరమని అన్నారు. గురువులను గౌరవించుకోవడం మనం చేసుకున్న అదృష్టమని, గురువులు ఈ విద్య వ్యవస్థలో ఎంతోమందికి మార్గదర్శకులని భవిష్యత్తు నిర్మాణం తరగతి గదిలోనే జరుగుతుందని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కి అనంత జిల్లాతో ప్రత్యేక అనుబంధం ఉందని. జిల్లాలోని అనంతపురం ఆర్ట్స్ కళాశాల లో ఉపాధ్యాయ వృత్తిని కొనసాగించారని ఆయనను వర్ధంతి సందర్భంగా స్మరించుకోవడం చాలా గొప్ప విషయమని తెలిపారు .ఈ కార్యక్రమానికి ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటీ సహాయ కార్యదర్శి ఎస్. చాందిని సభ్యులు బోయ రాశి , దివ్య తేజ, మంజుల ,ఇండియన్ రెడ్ క్రాస్ సిబ్బంది రఘువీర్ , వాలంటీర్లు బాలాజీ ,కే .మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పీఎఫ్ సమస్యలను పరిష్కరించండి - ఎస్‌టియు నేతలు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

ఉపాధ్యాయుల పీఎఫ్ సమస్యలను పరిష్కరించాలని ఎస్టీయూ ఆధ్వర్యంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ రామచంద్రారెడ్డికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా ఎస్టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నీలూరు రమణారెడ్డి, ఎస్.రామాంజనేయులు మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉపాధ్యాయులు నెల నెలా చెల్లిస్తున్న పిఎఫ్ రికవరీలు 2021 మార్చి నుండి ఆన్ లైన్ చేయడం లేదని వారు తెలిపారు. రాష్ట్రంలో ఇతర జిల్లాలలో పిఎఫ్ ఆన్లైన్ ప్రక్రియ అప్డేటెడ్‌గా ఉన్నదని, ఇక్కడ మాత్రం సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉండడమేమిటని ప్రశ్నించారు. నెలనెలా జీతం నుండి తాము చెల్లిస్తున్న డబ్బులు పిఎఫ్ ఖాతాలో అప్డేట్ చేయకపోవడంతో ఉపాధ్యాయులు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వెంటనే ఉపాధ్యాయుల పిఎఫ్ ఖాతాను అప్డేట్ చేయాలని కోరారు.

అలాగే పిఎ ఫ్ రుణాలు, ఫైనల్ పేమెం ట్లు త్వరి తగతిన చెల్లించాలని డిమా ండు చేశారు. కారుణ్య ని యామకాల కోసం సంవత్స రాల తరబడి ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిం దని, వెంటనే ఉన్నతాధికారులతో సంప్రదించి కారుణ్య నియామ కాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షు డు నీలూరు రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రామాంజనేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి. సూర్యుడు, రాష్ట్ర కార్యదర్శి కె.చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్.కృష్ణ మో హన్, జిల్లా కార్యదర్శి జి.మల్లిఖార్జున, జిల్లా ఉపాధ్యక్షుడు నాగభూషణ, సీని యర్ నాయకులు పి.మధుసూదన్ రావు, మండల నాయకులు రామక్రిష్ణ, కరణం చంద్ర శేఖర రావు, ఈశ్వరయ్య, నారాయణ స్వామి, జయన్న తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ రామ చంద్రారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఎస్‌టియు నేతలు

# జాతీయ కౌన్సిల్‌కు జిల్లావాసులు మల్లికార్జున, కాటమయ్యలకు చోటు

అనంతపురం ఏప్రిల్ 17 ప్రభాతవార్త

అఖిల భారత కిసాన్ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా చిరుతల మల్లికార్జున, ఎ.కాటమయ్యలకు చోటు దక్కింది. తమిళనాడులో నాగపట్నంలో గత మూడు రోజులుగా నిర్వహించిన జాతీయ మహాసభ గురువారం ముగిసింది. ఈ సందర్భంగా రైతాంగ సమస్యలపై తమదైన శైలిలో ఉద్యమాలు చేసి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏపి రైతుసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, అనంతపురం జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి చిరుతల మల్లికార్జునలను అఖిలభారత కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కమిటి పేర్కొంది. వీరు రైతుసంఘంలో గత మూడు దశాబ్ధాలుగా జిల్లాలో విదాయర్థి, కార్మిక, రైతు పక్షాన అనేక పోరాటాలు చేసి వారి హక్కుల పరిరక్షణ కోసం అనేక కేసులు ఎదుర్కొని ఉద్యమాలు చేసి విజయాలు సాధించారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ తమపై ఎంతో నమ్మకం వుంచి జాతీయ స్థాయిలో ఎంపిక చేయడం జాతీయ కమిటికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్‌లో రైతాంగ సమస్యలపై శక్తివంచన లేకుండా పోరాటాలు చేసి రైతాంగ పరిరక్షణ కోసం పాటుపడతామన్నారు. అలాగే వీరి ఎంపికపై సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామకృష్ణ, నారాయణస్వామి, చెన్నప్పయాదవ్‌లు కృతజ్ఞతలు తెలిపారు.



ఎ.కాటమయ్య,



చిరుతల మల్లికార్జున

# నిరసన తెలుపుతున్న వైద్య సిబ్బంది

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 17 ప్రభాతవార్త బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది గురువారం నిరసన తెలియజేశారు .ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు అందజేయాలని 23 ఫిల్మెట్ ఇవ్వాలని, ఇన్సెంటివ్స్ పునరుద్రుం చాలని ఎఫ్ఆర్ ఎస్ నుంచి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ మినహాయింపులు ఇవ్వాలని ,ఈ పి ఎఫ్ పునరుద్ధరించాలని అనేక రకాలైన యాప్స్ తొలగించి ,ఒకే యాప్ లో అన్ని పొందపరచాలని రెగ్యులరైజేషన్ విషయంలో ఆయుష్మాన్ భారత్ యొక్క మార్గదర్శకాలను అనుసరించాలని వారు నిరసన తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో జ్యోతి, మంజు భార్గవి, శ్రీజ, శ్రీ కీర్తి, మణి, యామిని, జయంతి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న వైద్య సిబ్బంది

# సీనియర్స్, అండర్ 23 క్రికెట్ జట్ల ఎంపిక

అనంతపురం క్లక్ టవర్, ఏప్రిల్ 17,ప్రభాతవార్త:2025 ఏప్రిల్ 20న అనంతపురంలోని ఆర్డీటి స్పోర్ట్స్ సెంటర్‌లోని అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలో సీనియర్స్ మరియు అండర్ 23 (పురుషులు) జిల్లా క్రికెట్ జట్ల ఎంపికలను నిర్వహిస్తున్నామని మీకు తెలియజేయడానికి ఇది. దేశీయ మ్యాచ్‌లు త్వరలో జరుగుతాయని ఏ సీ ఏ ప్రకటించింది. ఈ విషయంలో, మేము జిల్లా జట్టు ఎంపికలను నిర్వహిస్తున్నాము. 1.9.2002న లేదా అంతకు ముందు జన్మించిన అండర్ 23 మంది ఆటగాళ్ళు అర్హులు. అందువల్ల, ప్రతి ఒక్కరూ క్రికెట్ యూనిఫాం ధరించి, వారి స్వంత కిట్‌ను తీసుకుని, ఎంపిక రోజున రూ. 100.00 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి హాజరు కావాలి. పాల్గొనేవారు వారి అసలు జనన ధృవీకరణ పత్రం (ఫారం 5), ఆధార్ కార్డు మరియు స్టడీ సర్టిఫికెట్‌లను తీసుకురావాలి (వారు 10వ తరగతి పూర్తి చేసి ఉంటే, దయచేసి మార్క్స్ కార్డ్‌ను తీసుకురావాలి). అదనంగా, వారు సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీల సెట్ మరియు వాటితో పాటు రెండు ఫోటోలను అందించాలి.

### అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ 202526 క్రికెట్ సీజన్ కోసం అనంతపురం జిల్లా రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది

అనంతపురం క్లాక్ టవర్, ఏప్రిల్ 17,ప్రభాతవార్త: (అండర్ 12, 14, 16, 19, 23 సీనియర్లు) ఆసక్తి గల బాలురు మరియు బాలికలు ఇద్దరూ 202324 ఎడిసిఎ రిజిస్ట్రేషన్ ఫారమ్ను ఏప్రిల్ 20 నుండి మే 20 వరకు అనంతపురం స్పోర్ట్స్ అకాడమీ కార్యాలయంలో పొందవచ్చు. దరఖాస్తుకు చివరి తేదీ 20 మే 2025 సాయంత్రం 5:00 గంటలు, ఎడిసిఎ 20 మే 2025 తర్వాత ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫారాలను జారీ చేయదు. దయచేసి వారి ఒరిజినల్ ఫారం 5 (పుట్టిన తేదీ సర్టిఫికేట్), ఆధార్ మరియు స్టడీ సర్టిఫికేట్ తో తాజా ఫోటో మరియు తండ్రి లేదా తల్లి ఓటర్ ఐడితో ఫారాన్ని రిజిస్టర్ చేసుకోండి.

# శ్రీ చైతన్యలో అగ్నిప్రమాదాలపై అవగాహన సదస్సు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

స్థానిక కోర్ట్ రోడ్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలు అగ్నిమాపక వారోత్సవ కార్యక్రమాన్ని పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి, జిల్లాఅగ్నిమాపక సహాయక అధికారి లింగమయ్య ప్రారంభించారు. జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి లింగమయ్య అగ్నిమాపక వారోత్సవ కార్యక్రమంలో బాగంగా అనంతపురం నగరంలోని చైతన్య స్కూల్ టవర్ క్లాక్ బ్రాంచ్‌లో అగ్నిమాపక అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులోబాగంగా మొదటిగ అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే పొగ గదుల్లో చిక్కుకున్న వారిని ఏ విధంగా రక్షించవలెను అక్కడ చిక్కుకున్న వ్యక్తులను రెస్క్యూ మెథడ్స్ ద్వారా పైనంతస్తుల నుండి వారిని రక్షించి సహాయ చర్యలను అందించే విధానాన్ని జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి తెలియజేశారు. స్కూల్లో ఎటువంటి అగ్ని నివారణ పరికరములు ఉంచుకోవలెను ఎటువంటి జాగ్రత్తలు తెసుకోవలెను అనేవిషయాలను విద్యార్థులు, విద్యార్థినిలు, స్కూల్ బోధన సిబ్బందికి ప్రిన్సిపల్‌కి, ఏవోకి జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్‌లో అవగాహన కొరకై వాల్ పేపర్స్ అతికించారు. ఈరోజు అవగాహన సదస్సులో జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి అధ్యక్షతన పాల్గొన్నటువంటి ఫైర్ సిబ్బంది. జి.గోవింద రాజులు, ఎస్. రమేష్ కుమార్ రెడ్డి, ఈ.ఈరేష్ గౌడ్, సి. మధుసూదన, వై.ఓబీ రెడ్డి, జి. శ్రావణ కుమార్, జి.తిప్పే స్వామి, కే.జయరాముడు, కే.అనిల్ కుమార్, బి. సుధాకర్, ఏం.రమేష్, ప్రిన్సిపల్ తబస్సుమ్, ఏవో గోపాల్, డీన్లు అప్పలనాయుడు, సిరాజుద్దీన్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఇర్షాద్ ప్రైమరీ ఇన్చార్జ్ భారతి పాల్గొన్నారు.

# తాగేనీటి సమస్య తలెత్తకుండా చూడండి-మేయర్ వసీం

అనంతపురం ఏప్రిల్ 17 ప్రభాతవార్త

నగరంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఇంజనీరింగ్ అధికారులను నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో తాగునీటి సరఫరాపై నిరంతరం ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి అంతరాయాలు కలుగకుండా, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. అదేవిధంగా నగరంలో అవసరమైన ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, వీధిలైట్లు, ప్యాచ్ వర్క్‌లు, ప్రధాన మరుకికాల్వల్లో పూడిక వంటివాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నాడు. అలాగే స్టోరేజ్ ట్యాంక్‌లో నీటి నిల్వలను ఎప్పటికపుడు పరిశీలించడమే కాకుండా ముద్దలాపురం శుద్ధి కేంద్రపై నిఘా వుంచాలన్నాడు. అదేవిధంగా నగరంలో పలు ప్రాంతాల్లో చెత్త తరలించే ట్రాక్టర్లు సక్రమంగా రావడంలేదని ఫిర్యాదులు అందుతున్నాయని తక్షణం పర్యవేక్షించి ఇంటింటి చెత్త సేకరణ చేపట్టాలని అధికారులకు తెలిపాడు. ఈ సమావేశంలో ఎస్ఈ చంద్రశేఖర్, ఈఈ షాకీర్‌హుసేన్, బి.ఎల్.నరసింహ, డిఈ సతీష్, ఏఈ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఇంజనీరింగ్ అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ వసీం

# పోషణ ఆహారంపై అంగన్వాడి సెంటర్‌లో అవగాహన కార్యక్రమం

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ పరిధిలోని రుద్రంపేటలోని పంతులమ్మ కాలనీలో ఐసిడిఎస్ పిడి ఆదేశాల మేరకు అంగన్ వాడి సెంటర్‌లో గర్బవతులు, బాలింతలకు పోషక ఆహారంపైన సూపర్‌వైజర్ ఝాన్సీరాణి అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఆరు నెలలు నిండిన గర్భవతులు తల్లికి బిడ్డకు తగిన మోతాదులో పోషక ఆహారం ఎలా ఉపయోగించాలన్న విషయాన్ని తెలియజేశారు. అలాగే వీరిని జాగ్రత్తగా చూసుకోవాలని వారి భర్తలకు ఆమె తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి వర్కర్లు ఎస్.ప్రమీల, ఎస్.కవిత, హెల్పర్ ప్రభావతి పాల్గొన్నారు.



పోషకాహారంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# కూడేరు కేజీబీవీ ప్రిన్సిపాల్ ఉమాదేవికి ఘన సన్మానం

కూడేరు, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల యందు ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థినిలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతో ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి సూచనల మేరకు కూడేరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచ్ మీనుగ లలితమ్మ, పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవిని గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలగళ్ల ఉపాధ్యాయులు మల్లికార్జున మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో కూడేరు కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలు నూరు శాతం ఉత్తిర్ణత సాధించడం ఎంతో గొప్ప విషయమని, జిల్లాలోనే కూడేరు కేజీబీవీ పాఠశాలకు ఎంతో మంచి పేరు రావడంపై పాఠశాల ప్రిన్సిపల్ ఉమాదేవికి అలాగే టీచర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. కేజీబీవీ పాఠశాలలో డ్రాప్ అవుట్ విద్యార్థులు ఎక్కువగా వెనుకబడిన కులాలు ఎస్సీ ఎస్టీ, బిసి పేద కుటుంబాల నుండి వచ్చిన వారే నని, వార అంతా టీచర్లు చెప్పిన పాఠాలు శ్రద్ధగా విని పరీక్షలలో నూరు శాతం ఉత్తిర్ణత అయ్యారంటే ఇటు తల్లిదండ్రులకు అటు పాఠశాలకు, టీచర్లకు ముఖ్యంగా ప్రిన్సిపాల్ ఉమాదేవికి ఎంతో పేరు ప్రఖ్యాతలన్నారు. మీ విద్యార్థుల ద్వారానే ఆ పాఠశాలకు గౌరవం లభించిందని వారు విద్యార్థులతో సంతో షాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఎంతో మంచి విద్యను అభ్య సించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. అనంతరం ప్రిన్సిపాల్ ఉమాదేవిని శాలువాలతో, పూలహారాలతో ఘనంగా సన్మానించారు.సర్పంచ్ లలితమ్మ, టీడీపీ నాయకులు జయప్రకాశ్ గౌడ్, ఉపాధ్యా యుడు మల్లికార్జునలు ప్రత్యేకంగా వార్త రిపోర్టర్ ముత్యాల్ కూతురైన హర్షిణి(లక్కీ)ని ప్రథమ స్థానంలో ఉత్తిర్ణత సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూడేరు తెదేపా నాయకులు బాటా వెంకటేష్, కొత్తపల్లి బొమ్మయ్య, మద్దినేని శ్రీధర్ నాయుడు, గొల్ల వెంకటేష్ యాదవ్, సర్పంచ్ భర్త చిన్న ఈశ్వరయ్య, అంకెభీమ, డీలర్ శివనాయక్, వెంకటేష్ పాఠశాల విద్యార్థులు టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను ప్రశంసిస్తున్న టిడిపి నాయకులు

# జాతీయ స్థాయిలో మాంటిస్సోరికి యుఐఎంఓ పతకాల పంట

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

స్థానిక సంగమేష్ నగరలో మాంటిస్సోరి పాఠశాలలో విద్యార్థులు యూనిఫైడ్ ఒలంపియాడ్ వారు దేశ వ్యాప్తంగా మూడు లక్షల మంది విద్యార్థులకు నిర్వహించిన మ్యాథమేటిక్స్ ఒలంపియాడ్ యుఐఎంఓ పరీక్షలో అత్యంత ప్రతిభతో రాణించి 100లోపు జాతీయ ర్యాంకులు, స్వర్ణపతకాలు, నదులు బహువంతులు సాధించారు. 4వ తరగతి విద్యార్థిని పి.సౌమ్యశ్రీ జాతీయ స్థాయి 4వ ర్యాంకు, 2వ తరగతి విద్యార్థులు ఇ.భవిష్య 5వ ర్యాంకు, ఎస్.నిదఫాతిమ 16వ ర్యాంకు, 4వ తరగతి విద్యార్థులు డి.ఖాజాఅలీ, ఎస్.హుస్సేన్ 17వ ర్యాంకు సాధించగా 23, 27, 32, 44, 29, 49, 60 వంటి పలు ర్యాంకులతో మొత్తం 26 మంది విద్యార్థులు నేషనల్ అచీవర్స్‌గా గుర్తింపు పొందగా, 10వ తరగతి విద్యార్థి పి.విక్టర్ డెవిడ్‌రాజ్ రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకులతో విజేతగా నిలిచాడు. వీరందరూ స్వర్ణ పతకాలు, ప్రశంసా పత్రాలు, నగదు బహుమతులు చేజిక్కించుకున్నారు. లాజికల్, ఎనలిటికల్ థింకింగ్ ప్రాబ్లమ్ సాల్వింగ్ వంటి పలు అంశాలపై తమ విద్యార్థులు పట్టు కలిగి ఉండటం వల్ల విజయం సాధ్యమైందని పాఠశాల కరస్పాండెంట్ సి.సూర్యనారాయణరెడ్డి తెలియజేశారు. విజేతలను కార్యదర్శి కె.మాధవి, ప్రిన్సిపాల్ కె.పద్మావతి, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.





విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

# ఖాళీ రూములకు దరఖాస్తులు చేసుకోండి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

అనంతపురం పట్టణంలో తాడిపత్రి రోడ్డులో ఓవర్ హెడ్ ట్యాంకు దగ్గర ఉన్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని రెండు ఖాళీ రూములకు షెడ్యూల్డ్ కులాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడి రాధిక గురువారం ఒక ప్రకటనలు తెలిపారు. రూమ్ నెంబర్ 2, అలాగే రూమ్ నెంబర్ 18 కలిగిన రెండు రూమ్‌లు ఖాళీగా ఉన్నాయన్నారు. కావున ఆసక్తిగల షెడ్యూల్ కులములకు చెందిన అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కులము, ఆదాయ దృవీకరణ పత్రాలు, విద్యార్హతకు సంబంధించిన పత్రాలు జత చేసి దరఖాస్తులను ఈనెల 30వ తేదీలోపు ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

# అర్హత ఉన్న ప్రతి ఒక్కరిగా ఓటరుగా నమోదు
## - నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి మల్లికార్జునుడు

శింగనమల, ఏప్రిల్ 17 ప్రభాతవార్త

నియోజకవర్గ వ్యాప్తంగా అర్హత కలిగిన 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తామని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి మల్లికార్జునుడు పేర్కొన్నారు. గురువారం మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో నియోజకవర్గ అఖిలపక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఓ టరు నమోదు అధికారి మల్లికార్జునుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాలలో అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వయంగా వారి దృష్టికి వచ్చిన సమస్యలను తమకు తెలిపితే పరిష్కరిస్తామని తెలిపారు. చనిపపోయిన ఓటర్లు కొత్తగా ఓటు నమోదు చేసుకున్నవారు ఒక ప్రదేశం నుంచి మరో ప్రదేశానికి వెళ్లిన వారు, తదితర వారి వివరాలు సంబంధిత బిఎల్ఓలకి అఖిల పక్ష పార్టీల నేతలు తెలపాలన్నారు. ఈ సమావేశంలో శింగనమల తహశీల్దారు బ్రహ్మయ్య, గార్లదిన్నె తహశీల్దారు ఈరమ్మ, బుక్కరాయసముద్రం పుణ్యవతి, పుట్లూరు, యల్లనూరు శేషారెడ్డి, ఇడిటి హబిబికానుమ్, సీనియర్ అసిస్టెంట్ వెంకటరామిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు సి.వెంకటేష్, వైఎస్ఆర్‌సిపి నాయకులు ఎన్వి.నారాయణ, సిపిఐ నుంచి మధు యాదవ్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి మల్లికార్జునుడు

